
# దేవుడు సంతోషకరమైన సత్యాలను మోషే మరియు యెహోషువలకు ప్రత్యక్షపర్చాడు

**ప్రార్థన :** "సర్వశక్తిమంతుడవు మరియు శాశ్వతుడవైన దేవా, పిల్లలు నిన్నుతెలుసుకోవడానికి మరియు నీ పరిశుద్ధతను మహాత్యాన్ని గ్రహించి నిన్ను ప్రస్తుతించడానికి సహాయము చేయండి."


పిల్లల అవసరతలకు, మీకు అందుబాటులో ఉన్న సమయానికి మరియు పిల్లల పరిణితి యొక్క స్థాయికి తగిన కార్యక్రమాలను ఎన్నుకోండి.



ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి లేదా టీచర్ నిర్గమకాండం 3:1-15 చదివి దేవుడు మండుతున్న పొదలో నుండి మోషేతో ఎలా మాట్లాడాడో వివరించాలి. క్రింద ఇవ్వబడిన ప్రశ్నలలో ఒక్కొక్కటి ఒక్కొక్క బిడ్డకిచ్చి ఆరాధన సమయంలో పెద్ద వారిని అడగమని చెప్పండి. అయితే ప్రతి ఒక్క బిడ్డకు తానడిగే ప్రశ్నకు జవాబు తెలిసి ఉండాలి. *(ప్రతి ప్రశ్నకు జవాబు సూచించబడింది)*

- ఆ పొదలో విచిత్రమేమిటి? *(అది మండుతుంది కాని కాలిపోలేదు)*
- పొద నుండి మోషే ఏం విన్నాడు? *(తన పేరు ఎవరో పిలవడం విన్నాడు)*
- మోషేను పేరుపెట్టి ఎవరు పిలిచారు? *(దేవుడు - అబ్రాహాము, ఇస్సాకు, యాకోబుల దేవుడు)*
- మోషే తన చెప్పులు ఎందుకు విడిచాడు? *(అతడు పరిశుద్ధ స్థలంలో నిలబడ్డాడు గనుక)*
- దేవుడు మోషేను ఏం చేయమని అన్నాడు? *(రాజైన ఫరో దగ్గరకు వెళ్ళి దేవుని ప్రజలను ఐగుప్తు నుండి బయటకు తోడుకొని రమ్మన్నాడు)*
- దేవుడు తన పేరేమని చెప్పాడు? *("ఉన్నవాడను")*

**ఒక పెద్ద అబ్బాయి / అమ్మాయి లేదా టీచర్ యెహోషువ 3:14-4:7** నుండి ఇశ్రాయేలీయులు యోర్దాను నది దాటిన కథను చెప్పాలి లేదా చదవాలి. దేవుడు తమ యెడల చేసిన గొప్ప కార్యాలను ప్రజలు ఎలా జ్ఞాపకం చేసుకొన్నారో ఈ వాక్యభాగం తెలుపుతుంది.



కథ చెప్పి తర్వాత ఈ ప్రశ్నలడగండి *(ప్రతి ప్రశ్నకు జవాబు సూచించబడింది)*

- ఇశ్రాయేలీయలలో ఎవరు ముందుగా యోర్దాను నదిలోకి వెళ్ళారు? *(యెహోషువ 3:14)*
- మందసము మోస్తున్న యాజకులు నదిలోకి దిగగానే ఏం జరిగింది? *(3:15)*
- నది మధ్య నుండి పన్నెండు గోత్రాల పెద్దలు ఏం తీసుకొన్నారు? *(4:3)*
- రాళ్ళు తీసుకోవడంలో ఉద్దేశ్యమేమి? *(4:6)*
- నదిలోని రాళ్ళను పెద్దలు ఎక్కడ పెట్టారు? *(4:8)*

ప్రజలు యోర్దాను నదిని దాటిన కథలోని ముఖ్య భాగాలను నాటికగా ప్రదర్శించండి. ఆరాధనను నడిపించే ముఖ్య నాయకునితో కలిసి పిల్లలు ఈ నాటికను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి. చిన్నపిల్లలు నాటికను తయారు చేస్తుండగా పెద్ద పిల్లలు సహాయపడాలి.

- పెద్దపిల్లలు లేదా పెద్దవారు యెహోషువా మరియు కథకుని పాత్రలు ధరించాలి.
- చిన్నపిల్లలు ఇశ్రాయేలు ప్రజలు, నాయకులు మరియు యాజకుల పాత్రలు ధరించాలి. యాజకులు మందసం తీసుకొని వెళ్తున్నట్టు సూచించడానికి ఒక పెట్టెలాంటి దాన్ని మోసుకొని వెళ్ళాలి.

**కథకుడు :** యెహోషువా 3:14-17 నుండి కథలోని మొదటిభాగం చెప్పాలి. తర్వాత "యెహోషువా ఏమంటున్నాడో వినండి అనాలి.

**యెహోషువా :** మనం యోర్దానునదిని దాటబోతున్నాం. అది నిండుగా పొంగిపొర్లి ప్రవహిస్తున్నది. అయినా మనం ఆరిన నేలమీద నడిచివెళ్ళేలా దేవుడు చేస్తాడు. ఆయనేం చేస్తాడో మీరే చూడండి. యాజకులారా మందసం తీసుకొని నీళ్ళలోకి దిగండి.

**యాజకులు :** మందసం తీసుకొని కొంత దూరం నడిచినట్టుగా వెళ్ళాలి తర్వాత వారిలో ఒకరు "అటు చూడండి నదిలో నీళ్ళు రాశివలె ప్రక్కకు నిలబడుతున్నాయి.

**ఇశ్రాయేలీయులు :** నదిలో నడిచి వెళ్ళున్నట్టుగా వెళ్తూ యాజకులను కూడా దాటి వెళ్తారు. వారిలో ఒకరు "అరే చూడండి మన కాళ్ళకు తడికూడ అంటలేదు మనం ఎండిన నేల మీద నడిచి వస్తున్నాం" అనాలి.

**కథకుడు :** యెహోషువా 4:1-7 నుండి కథలోని రెండవ భాగం చెప్పాలి. తర్వాత "వినండి యెహోషువా ఏమంటున్నాడో" అనాలి.


**యెహోషువా :** ఇశ్రాయేలీయుల వద్దకు నడిచి వెళ్లి "మనం నదిదాటి వచ్చేశాం. ప్రతి గోత్రము నుండి ఒక గోత్ర పెద్దవెళ్ళి నది మధ్య నుండి ఒక రాయి తీసుకొని రండి. ఈ రోజు దేవుడు మనపట్ల చేసిన గొప్ప కార్యానికి జ్ఞాపకార్థంగా ఈ రాళ్ళు ఎప్పటికీ ఉంటాయి. మన పిల్లల పిల్లలకు కూడ ఈ రోజు జరిగిన అద్భుతకార్యాన్ని అవి జ్ఞాపకం చేస్తాయి.

**నాయకులు :** యాజకులు నిలబడిన చోటికి వెళ్ళి వంగి బరువైన రాళ్ళు లేపి భుజం మీద పెట్టుకొన్నట్టుగా నటించి యెహోషువా ఉన్న చోటికి రావాలి. మరియు వారిలో ఒకరు ఇలా అనాలి ఈ రాయి బరువుగా ఉంది. జ్ఞాపకార్థంగా ఇది ఎన్నో రోజులు నిలిచి ఉండగలదు.

**యెహోషువా :** ఈ రాళ్ళ కుప్పకు అర్థమేమిటని మన పిల్లలు మనలనడుగుతారు. అప్పుడు మనం వారికి ఈ రోజును గూర్చి చెప్తుతాం. ఆ విధంగా దేవుని గొప్ప కార్యాలు మనం జ్ఞాపకం చేసుకొంటాం.

**కథకుడు :** ప్రదర్శనలో సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు చెప్పాలి.

ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే వారు పెద్దలను ప్రశ్నలు కూడ అడగవచ్చు.



చిన్నపిల్లలు ఒక రాళ్ళకుప్ప పటాన్ని గీయాలి. వారు ఆ పటాలను ఆ తర్వాత ఆరాధన సమయంలో పెద్దలకు చూపించి, మన యెడల దేవుడు చేసిన గొప్ప కార్యాలను జ్ఞాపక ముంచుకోవడానికి పాటలను, కథలను మనం ఎలా ఉపయోగిస్తామో ఆ పటాలు చూపిస్తున్నాయని వివరించాలి.

దేవుని క్రియలను జ్ఞాపకముంచుకోవడానికి రాళ్ళకుప్పలు పోగుచేయడం కాక మనమింకేం చేయగలమో ఆలోచించి చెప్పమని పిల్లలనడగండి. వారు కొన్ని ఉదాహరణలు చర్చించవచ్చు.

**కవిత :** కీర్తన 145:4-7 వచనాలను ఒక్కొక్కరు ఒక్కొక్క వచనం చొప్పున నలుగురు పిల్లలు కంఠతా చెప్పాలి. చిన్న పిల్లలు ఫిలిప్పీ 4:4 **కంఠస్థం చేయాలి.**

పెద్ద పిల్లలు ద్వితియోపదేశకాండం 8:3 **కంఠస్థం చేయాలి.**

దేవుడు చేసిన గొప్ప కార్యాలను మనం జ్ఞాపకముంచుకొనేలా వాటిని ప్రస్తుతిస్తూ పెద్ద పిల్లలు కవితలు, పాటలు వ్రాయాలి.

**ప్రార్థన :** "ప్రియమైన తండ్రీ నీవు మా కొరకు ఎన్నో అద్భుత కార్యాలు చేశావు. వాటిని జ్ఞాపకముంచుకోవడానికి వాటిని బట్టి నిన్ను స్తుతించడానికి మాకు సహాయం చేయి. నీ మంచితనాన్ని జ్ఞాపకముంచుకోవడానికి ఆచరించదగిన ఇతర విధానాలను మాకు నేర్పించు."

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net